క్లుప్తంగా

వివరాలు సరి చేసుకోవాలి



సర్వే చేస్తున్న వ్యవసాయాధికారులు

ఇంద్రవెల్లి: రుణమాఫీ కానీ రైతులు బ్యాంక్‌ల వద్దకు వెళ్లి వివరాలు సరి చేసుకోవాలని వ్యవసాయాధికారి రాథోడ్ గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో రుణమాఫీ కానీ రైతుల కుటుంబసభ్యుల వివరాలు సేకరించారు. రైతు కుటుంబసభ్యులతో సెల్ఫీ తీసుకొని, ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇంద్రవెల్లిలో మొత్తం 768 మంది రైతుల సర్వే చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 175 మంది రైతుల సర్వేను పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు నవతేజ్, వీర, రైతులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరారు. సోమవారం ప్రజావాణిలో ముడుపు మౌనిష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇమామ్‌అలీ బిల్డింగ్ నుంచి అడనేశ్వర్ ఆలయం వరకు గల కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండల ట్యాక్సీ డ్రైవర్ యూనియన్ కార్యవర్గాన్ని సోమవారం షాదీఖానాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోలంకి సుభాష్, ఉపాధ్యక్షుడిగా జమ్ము, ప్రధాన కార్యదర్శిగా సుంకరి భూమన్న, సంయుక్త కార్యదర్శిగా అబ్దుల్ రహీమ్, కోశాధికారిగా జుమ్మె రాత్ సాయిభరత్, ముఖ్య సలహాదారులుగా అర్క స్వామి, భోగ సాయికుమార్, సభ్యులుగా పోశెట్టి, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, శంకర్, చందు, తరుణ్, రమేశ్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

తలమడుగు: మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సోమవారం తహసీల్దార్ రాజ్‌మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. మోనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షకాలంలో వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హాస్టల్ వార్డెన్ నరసింహులును ఆదేశించారు. అనంతరం రిజిస్టర్‌ను పరిశీలించి విద్యార్థి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

లస్మయ్య సేవలు మరువలేనివి



లస్మయ్యను సన్మానిస్తున్న పీవో

ఉట్నూర్‌రూరల్: 37 సంవత్సరాల పాటు ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీలలో తోట మాలిగా సేవలు అందించిన పెద్ది లస్మయ్య సేవలు మరువలేనివని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన లస్మయ్యను సోమవారం పీవో క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నర్సరీల్లో పనిచేయడం అంత సులభం కాదని వృత్తి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. ప్రాజెక్టు ఉద్యానవన అధికారి సందీప్ కుమార్, పరిపాలనాధికారి దామోదర్ స్వామి, మేనేజర్ లింగు, సిబ్బంది విశ్వనాథ్, గౌస్, భాను, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఊరూరా పొలాల పండుగ



ఇంద్రవెల్లి: పూజలు చేస్తున్న గ్రామస్తులు



ఆదిలాబాద్‌టౌన్: నైవేద్యం తినిపిస్తున్న జైలు సిబ్బంది



ఆదిలాబాద్‌రూరల్: బట్టిసావర్‌గాంలో..



బేల: బసవన్నలకు ప్రత్యేక పూజలు

జిల్లా వ్యాప్తంగా పొలాల అమావాస్యను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎద్దులను అందంగా ముస్తాబు చేసి ఆలయాల చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఇంటి వద్ద మంగళహారతులతో ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. నేరడిగొండ మండలంలోని రాజుర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబసభ్యులతో కలిసి బసవన్నలకు పూజలు చేశారు. జిల్లా జైలు ఆవరణలో బసవన్నలకు జైలు అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యం తినిపించి మంగళహారతులు ఇచ్చారు. జైలు ఆవరణలో వ్యవసాయ పనుల్లో అండగా నిలిచే బసవన్నలను అలంకరించారు. - సాక్షి, నెట్‌వర్క్



జైనథ్‌లో..



తాంసి: అలకరిస్తున్న కుటుంబసభ్యులు



ఇచ్చోడ: తోరణం తెంపుతున్న ప్రీతంరెడ్డి



తలమడుగు: ఊరేగింపుగా తీసుకువస్తున్న రైతులు



నేరడిగొండ: ఎండ్లకు పూజలు చేస్తున్న రైతులు



ఉట్నూర్‌రూరల్: సందడిగా కుటుంబసభ్యులు



నార్నూర్: ఎద్దులకు పూజలు అన్నదాతలు



బోథ్: బసవన్నకు నైవేద్యం సమరిస్తున్న రైతులు



బజార్‌హత్నూర్‌లో..

సర్వే చేసి పరిహారం అందించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



పత్తి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

జైనథ్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు సంబంధించిన సర్వే నిర్వహించి, రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆనంద్‌పూర్, కూర గ్రామాల్లో పెన్‌గంగ బ్యాక్ వాటర్‌తో నీట మునిగిన పంట చేన్లను పరిశీలించారు. స్వయంగా బైక్‌పై తిరుగుతూ సోయా, పత్తి పంటల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు చేస్తే రైతుల కష్టాలు ఉండేవి కావన్నారు. ఇకనైన ప్రభుత్వం వెంటనే ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కలెక్టర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి, నియోజకవర్గంలో పంట నష్టం సర్వే చేయిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు భోయర్ విజయ్, దయాకర్, ఆదిత్య, ముకుంద్ రావ్, భూమన్న, కరుణాకర్ రెడ్డి, విశాల్, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలి

గుడిహత్నూర్: ఎస్సీ వర్గీకరణలో క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారం మండలానికి చేరుకుంది. మండల కేంద్రంతో పాటు డోంగర్‌గావ్, మన్నూర్‌లో ఆయన మాట్లాడారు. దళితవర్గాల్లో అనేక హెచ్చుతగ్గులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కొల్లూరి వినోద్, ఆశన్న, డేవిడ్ ఉన్నారు.

రోడ్డు నిర్మాణంతో సమస్యలు పరిష్కారం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఇచ్చోడ: మండల కేంద్రంలో డబుల్ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులతో సమస్యలు పరిష్కారం అవుతాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా, గోడంరామారావు చౌక్, అంబేద్కర్ చౌక్, శివాజీచౌక్ వద్ద రోడ్లపై నిలిచిపోయిన వరద నీటిని పరిశీలించారు. కల్వర్టు నిర్మాణంతో వరద నీరు రోడ్లపైకి రాకుండా ఉంటుందన్నారు. భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్‌స్టేషన్, సిరిచెల్మచౌ రస్తా, జెడ్పీస్కూల్ వద్ద తాత్కాలికంగా పైపులు వేయాలన్నారు. పంచాయతీరాజ్ డీఈ రాజేశుడు, ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, మాజీ ఎంపీపీ ప్రీతంరెడ్డి, కృష్ణారెడ్డి, లోకశిరిష్‌రెడ్డి, జాహెద్, నర్వడే రమేశ్, సాబీర్ పాల్గొన్నారు.




వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. చివరి శ్రావణ సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతినిత్యం పూజలు చేయడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆయన వెంట వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలం



బోథ్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు

బోథ్: మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో దివంగత నేత వైఎస్సార్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలంగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రిగా ప్రవేశపట్టిన పథకాలను గుర్తు చేసుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రాజు యాదవ్, మహేందర్, గంగాధర్, మెరుగు భోజన్న, రాజశేఖర్, పోతారెడ్డి పాల్గొన్నారు.

అదిలాబాద్‌రరూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మావలలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి చంద్రశేఖర్, కుదురుపాక సురేశ్, గౌతమ్, వేముల నాగరాజు, గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, రహీమ్ ఖాన్, వెంకటేశ్, దినేష్ పాల్గొన్నారు.

బేల: మండలంలోని సాంగిడి, సిర్సన్న గ్రామాల్లో రైతుల ఆధ్వర్యంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, సుధాకర్, నర్సారెడ్డి, రవీందర్, బాలాజీ, నానాజీ, అనుప్‌రెడ్డి, సాయి, నర్సింగ్, సుందర్‌లాల్ పాల్గొన్నారు.



బేల: సాంగిడిలో..

నేరడిగొండ: పేదల గుండెల్లో 'రాజన్న' పదిలంగా ఉన్నారని కాంగ్రెస్ నేరడిగొండ మండల అధ్యక్షుడు, బోథ్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆడే వసంత్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రఫుల్ రెడ్డి, బద్దం పోతారెడ్డి, నాయిడి రవి, రాజురెడ్డి, పాల శంకర్, బొలిశెట్టి రాములు, కపిల్ పాల్గొన్నారు.

- పొంగిన వాగులు, వంకలు
- ఆయా గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- నీటమునిగిన పంటలు

స్తంభించిన జనజీవనం



వివరాలు తెలుసుకుంటున్న పీవో ఖుష్బూ గుప్తా

ఉట్నూర్‌రూరల్: రెండు రోజులుల కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. ఉట్నూర్ ఐబీ ప్రాంతంలో ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జీవాకర్‌రెడ్డికి ఆదేశించారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. మండల కేంద్రంలోని మిలింద్‌నగర్, సట్వాజిగూడ, బుద్ధనగర్, భీంనగర్ కాలనీలోని ఇళ్లలోకి వరదనీరు చేరింది. పాటగూడ వాగు కల్వర్టు, మర్కగూడ కల్వర్టులు కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పాటగూడ గ్రామానికి చెందిన సుర్పం జైశ్రీ జ్వరంతో బాధపడుతుండగా.. కుటుంబ సభ్యులు రెండు కిలోమీటర్లు నడిచి అక్కడి నుంచి ఆటోలో ఆస్పత్రికి తరలించారు.

బజార్‌హత్నూర్: మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వాగులు పొంగి పార్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



ఇంద్రవెల్లి: కోతకు గురైన పాటగూడ వాగు వంతెన

బేల: మండలంలోని సాంగిడి, బెదోడ, మాంగ్రుడ్ రెవెన్యూ గ్రామాల శివారుల్లోని పత్తి, కంది, సోయా పంటలు సోమవారం పెన్‌గంగ బ్యాక్ వాటర్‌తో నీట మునిగాయి. దీంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని దేవ్‌జీగూడ గ్రామ శివారులోని బీటీ రోడ్డు కోతకు గురైంది.

నిలిచిన రాకపోకలు

తాంసి: భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామం వాగు వరదనీటితో ఉప్పొంగి ప్రవహించింది.గ్రామ సమీపంలో ఉన్న వాగు అంతరాష్ట్ర రోడ్డుపై ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.సాయంత్రం సమయంలో కురిసిన వర్షానికి వరదనీరు రావడంతో వంతెనపై నుంచి నీరు ప్రవహించింది.వరదనీటి ప్రవాహం అధికంగా ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.ఆర్టీసీ బస్సులు సైతం వెళ్లే పరిస్థితి లేక అంతర్గాం నుంచి ఆదిలాబాద్‌కు బస్సులు తిరిగి అక్కడి వరకు మాత్రమే నడిచాయి.వరద నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో భీంపూర్ పోలీసులు అక్కడికి వెళ్లి వాహనాలు వేళ్లకుండా అవగాహన కల్పించారు.

కామాయికి రాకపోకలు బంద్



జైనథ్: లోలెవల్ వంతెన మీదుగా ప్రవహిస్తున్న వరద

జైనథ్: పెన్‌గంగ ఒడ్డున ఉన్న కామాయి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు కామాయి వాగు పొంగి ప్రవహిస్తోంది. దీంతో పాత లోలెవల్ వంతెన మీదుగా వరద నీరు ప్రవహించింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.



బేల: నీట మునిగిన పంటలు



బజార్‌హత్నూర్: ఉప్పొంగిన వరద



తాంసి: వంతెన నుంచి ప్రవహిస్తున్న వరద

'ఉపాధి' పనులతో ఉపయోగం ఉండాలి

నేరడిగొండ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న పనులతో ఉపయోగం ఉండాలని ఈజీఎస్ ఏపీడీ కుటుంబరావు అన్నారు. సోమవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకు సంబంధించిన పనులపై ఆరా తీశారు. రూ.6 కోట్ల 84లక్షల 84వేల 787కు సంబంధించి చేపట్టిన పనుల వివరాలను ఉపాధిహామీ సిబ్బంది చదివి వినిపించారు. జరిగిన పనుల్లో గుర్తించిన అభివృద్ధి, లోటుపాట్లపై చర్చించారు. అక్కడక్కడ చేపట్టిన పనుల్లో కొన్ని పొరపాట్లు జరిగినట్లు గుర్తించారు. అడిగిన ప్రతీ కూలీకి పనులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధిహామీ అధికారులపై ఉందన్నారు. ఎంపీడీవో రాజ్‌వీర్, ఎస్ఆర్పీ కవిత, ఎంపీవో లక్ష్మణ్, ఏపీవో వసంత్‌రావు, ఉపాధిహామీ టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఈజీఎస్ సిబ్బంది

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

తలమడుగు: విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. మండలంలోని లింగి గ్రామంలో ఒకరికి డెంగ్యూ జ్వరం రావడంతో వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు సోకిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమలో ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్యాధికారి హరీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న సాధన

సంక్షిప్త వార్తలు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గుడిహత్నూర్: మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి హరిత పూర్ణచందర్‌కు మంజూరైన రూ.36,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన నివాసంలో కుటుంబసభ్యులకు సోమవారం అందజేశారు.

మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

జైనథ్: పొలాల అమావాస్య సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. స్వగ్రామమైన దీపాయిగూడకు చేరుకొని, ఎడ్లకు పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి, హారతి అందించారు.

అప్రమత్తంగా ఉండాలి

సిరికొండ: భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్ అన్నారు. సోమవారం పలు గ్రామాలను సందర్శించారు. మండలంలోని రాంపూర్‌లో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పర్యటించారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

ఇచ్చోడ: మండల కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేశారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

బోథ్: మండలంలోని డీజే నిర్వహించే వారికి సీఐ రమేశ్, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు సోమవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.